ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే...
మన సమగ్ర ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
5 PM
శుక్రవారం 23, అక్టోబర్, 2026
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net

# చెల్లించేది ఒక్క కూపన్ కే...?

- ●చేతివాటంతో మాన్యువల్ బిల్లులు...?
- ●ఓటీపీలు ఓసీలు అసలే ఉండవు..
- ●చిన్నమండవలో కొనసాగుతున్న ఇసుక దందా...?
- ●చిక్కుముడులు ఎన్ని ఉన్నప్పటికీ... ఓటీపీలు లాగిన్ లో లేకుండా జాగ్రత్తలు...?
- ●ఒక్కొక్క కూపన్ కు.. 10 ట్రిప్పులదాకా రవాణా..?
- ●పట్టించుకోని రెవెన్యూ రవాణా విజిలెన్స్ శాఖలు..?



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి**

ఖమ్మం జిల్లా చింతకాని మండలం చిన్న మండవ మున్నేరు ఇసుక రీచ్ నుండి దర్జాగా మాన్యువల్ బిల్లులతో ఒకే ఒక్కసారి 780 ప్రభుత్వ ధరను చెల్లించి మీ సేవలలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ఓసీలు ఓటీపీలు లేకుండా ఇసుకను తరలిస్తున్న సంబంధిత రెవెన్యూ విజిలెన్స్ రవాణా శాఖలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో లక్షలాది రూపాయల ప్రజాధనంకు గండి పడుతుందని చింతకాని మండల ప్రజలు స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక అవసరాల కోసం దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకొని ఒకే ఒక్క కూపన్ 780 రూపాయలు చెల్లించి ఓసీలు డ్రైవర్ కు 1 చొప్పున సంబంధిత రెవెన్యూ అధికారులకు ఒకటి చొప్పున తీసుకోని ఇసుకను తరలించుకోవాలని నిబంధనలు ఉన్నప్పటికీ కొందరు రెవెన్యూ సిబ్బంది మండల అధికారుల తీరుతో యధావిధిగా ఓటీపీలు లేకుండా లాగిన్ కాకుండా సంబంధిత ఇంచార్జి జిపిఓ మ్యానువల్ గా ఆమోదముద్ర వేస్తూ ఒక్కొక్క ట్రాక్టర్ లెక్కలేనన్ని ట్రిప్పులు వేస్తున్నట్లు విమర్శలు ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రహరీ గోడ నిర్మాణం కానీ సీసీ రోడ్లు ఇతర అభివృద్ధి పనులకు పరిమిత సంఖ్యలో ఐదు కూపన్లకు అనుమతులు ఉంటాయని తెలిసింది. అయినప్పటికీ అడ్డదారుల్లో ఒకే ఒక్క కూపన్ కు సంబంధిత మీ సేవలలో నగదును చెల్లించి ఎటువంటి ఓసీలు లేకుండా రెవెన్యూ అధికారులు సంబంధిత యాప్ లో లాగిన్ కాకుండా ఓటీపీలు అంతకంటే లేకుండా ఓసీలు అనే రికార్డులను సైతం విస్మరించి దర్జాగా అక్రమ ఇసుక రవాణాకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ దండిగా దండుకుంటున్నట్లు విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో అధికారుల పాత్ర పై పలు అనుమానాలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన సంబంధిత శాఖలు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రభుత్వ ఖజానాకు నిత్యం గండిపడుతుందని పలువురు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై మన ప్రజావాణి తెలుగు దినపత్రిక వర్ష కథనాలు వెలువడుతున్నప్పటికీ సంబంధిత పర్యవేక్షణ శాఖలలో చలనం లేకపోవడం విశేషం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమార్కులపై సమగ్ర విచారణ చేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఓసీలు ఓటీపీలో లేకుండా జరుగుతున్న అక్రమ దందాను అడ్డుకోవాలని పలువురు మండల ప్రజలు బహిరంగంగా కోరుతున్నారు.


మన సమగ్ర ప్రజావాణి RNI NO:TGTEL/25/A5443 తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
Date of Publish : 13 October 2026, 10:11 am  Digital Edition : PRAJA VANI
చిన్న మండవ వ్యవహారంలో అధికారుల ఉదాసీనత
మన ప్రజావాణి వార్త కథనానికి స్పందన...?
Copyright © 2026 prajavaani.net. All rights reserved.

# జీరో నక్సల్ స్టేట్‌గా తెలంగాణ



**హైదరాబాద్, అక్టోబరు 23 :** నక్సల్స్ సమస్య 1980లో ఉండేదని.. ఇందుకోసం గ్రేహౌండ్స్ ఏర్పాటు చేశామని.. ఈ విభాగానికి దేశవ్యాప్తంగా ప్రాముఖ్యం ఉందని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. నక్సల్స్ సమస్య తగ్గిపోయిన తర్వాత గతంలో హైదరాబాద్‌లో బ్లాస్టులు జరిగాయని.. అప్పుడు అక్టోపస్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇటీవల జీరో నక్సల్ స్టేట్‌గా తెలంగాణ ఏర్పాటైందని అన్నారు. రెండేళ్లలో 824 మంది లొంగిపోయారని.. 302 ఆయుధాలను అప్పగించారని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ 36వ రైజింగ్ డే పరేడ్‌ను ఈరోజు (శుక్రవారం) నిర్వహించారు. అమీన్‌పూర్‌లోని టీజీ ఎస్పీఎఫ్ సెక్యూరిటీ అకాడమీలో ఈ వేడుకలు జరిగాయి. ఈ పరేడ్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, డీజీపీ ఆనంద్, టీజీఎస్పీఎఫ్ డీజీ స్వాతి లక్రా, హోం ప్రిన్సిపాల్ సెక్రటరీ శిఖా గోయల్ హాజరయ్యారు. 36వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డీజీపీ ఆనంద్ మాట్లాడారు. డ్రగ్స్‌పై పోరాటానికి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు..ఇప్పుడు డ్రగ్స్‌పై పోరాటానికి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేశామని డీజీపీ ఆనంద్ వెల్లడించారు. డీజీ స్థాయి అధికారి దీనికి హెడ్‌గా ఉంటారని ప్రస్తావించారు. దేశ విదేశాల్లో నేరగాళ్ల కోసం ప్రత్యేక ఆపరేషన్లు చేశారని తెలిపారు. ఇందుకు గాను కేంద్ర హోం శాఖ అవార్డు ఇచ్చిందని అన్నారు. సైబర్ నేరాల కట్టడికి సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశామని వివరించారు. ఇటీవల సీఎస్‌బీ చేసిన ఎఫర్ట్స్‌కి కేంద్ర హోం శాఖ అవార్డు ఇచ్చిందని తెలిపారు. డయల్ 112 నంబర్‌ను బలోపేతం చేశామని వివరించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ ద్వారా ప్రకృతి విపత్తుల్లో సమర్థవంతంగా పనిచేస్తున్నామని వెల్లడించారు. పోలీసులు వినియోగించే యాప్స్‌ను పూర్తిగా ఏఐ బేస్డ్‌గా మార్చేసి ంజుఖుతీని పేరుతో అప్‌డేట్ చేశామని తెలిపారు. స్త్రీల భద్రతకు భద్రత విభాగం పనిచేస్తోందని వివరించారు.

## సరాక ఫ్యాక్టరీ ప్రమాదం.. కార్మికుల మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం

**సంగారెడ్డి జిల్లా, అక్టోబరు 23 :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామికవాడలోని సరాక పరిశ్రమలో గ్యాస్ లీకేజీ కారణంగా ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో సుదర్శన్, బాలాజీ అనే ఇద్దరు కార్మికులు ఊపిరాడక మృతి చెందారు. ఈ ప్రమాదంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ ఘటనలో ఇద్దరు కార్మికులు మృతిచెందడం తీవ్ర విషాదకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబాలకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా



ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పరిశ్రమల్లో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు.

## పోలీస్ శాఖలో అనేక సంస్కరణలు తెచ్చాం




**హైదరాబాద్, అక్టోబరు 23 :** పోలీస్ శాఖలో అనేక సంస్కరణలు తీసుకువచ్చామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దక్షిణాది రాష్ట్రాల పోలీస్ సమన్వయ కమిటీ భేటీ ఈరోజు (శుక్రవారం) హైదరాబాద్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి, తెలంగాణ, ఏపీ, కర్ణాటక, తమిళనాడు, కేరళం డీజీపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.తమ హయాంలో హైడ్రా, ఈగల్, ఈజీ సేఫ్ ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. నార్కోటిక్స్ నియంత్రణకు అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని నక్సల్స్ ఫ్రీ తెలంగాణగా మార్చామని ఉద్ఘాటించారు. రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

## హైదరాబాద్‌లో తాగునీటి కొరతకు చెక్.



**హైదరాబాద్:** హైదరాబాద్‌లో పెరుగుతున్న నీటి అవసరాలు, తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించేందుకు జలమండలి (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) వినూత్న ప్రణాళికతో ముందుకొచ్చింది. ప్రస్తుతం ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తులో తాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా శుద్ధి చేసిన మురుగునీటిని (ట్రీటెడ్ వాటర్) నిర్మాణ పనులు, పారిశ్రామిక అవసరాలు, రోడ్ల శుభ్రత వంటి పనులకు అందించేందుకు 'గ్రీన్ వాటర్' సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. దీనికోసం నగర శివారులోని కోకాపేటలో ప్రత్యేకంగా ఒక గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తోంది. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే, అత్యంత విలువైన తాగునీటిని ఇతర అవసరాలకు వాడటాన్ని గణనీయంగా తగ్గించవచ్చు.

## సిరిసిల్ల జానపద జాతరకు కేటీఆర్‌కు ఆహ్వానం



**సిరిసిల్ల:** సిరిసిల్లలో త్వరలో నిర్వహించనున్న 'జానపద జాతర' కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్‌ను నిర్వాహకులు ఆహ్వానించారు. తెలంగాణ జానపద పరిశ్రమ ఆధ్వర్యంలో ఈ వేడుకను సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్నారు. ఈ మేంకు తెలంగాణ జానపద పరిశ్రమ రాష్ట్ర అధ్యక్షుడు పత్తిపాటి రమణాకర్, ఇతర కార్యవర్గ సభ్యులతో కలిసి కేటీఆర్‌ను కలుసుకొని ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ కళాకారులతో ఆత్మీయంగా ముచ్చటించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను, జానపద కళలను కాపాడటంలో కళాకారులు చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యంగా, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో జానపద కళాకారులు తమ పాటలు, ప్రదర్శనలతో ప్రజల్లో చైతన్యం నింపారని, మలిదశ ఉద్యమంలో వారి పాత్ర ఎంతో కీలకమని కేటీఆర్ గుర్తుచేశారు. ఈ జానపద జాతరలో రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి కళాకారులు పాల్గొని తమ కళలను ప్రదర్శించనుండటం అభినందనీయమన్నారు. తెలంగాణ గొప్ప జానపద వారసత్వాన్ని చాటిచెప్పే ఈ వేడుకల విజయవంతానికి తన పూర్తి సహకారం అందిస్తానని ఆయన నిర్వాహకులకు హామీ ఇచ్చారు.

## బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందం

**హైదరాబాద్ :** తెలంగాణలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ), భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఒక్కటేనని, వచ్చే ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు కలిసే పోటీ చేస్తాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. గురువారం నిజామాబాద్ అర్బన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని మహేశ్ గౌడ్ విమర్శించారు. త్వరలో జరగనున్న రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు బీఆర్ఎస్ ఇప్పటివరకు అభ్యర్థులను ప్రకటించకపోవడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ముందుగా బీజేపీ తన అభ్యర్థులను ప్రకటించిన తర్వాత, బీఆర్ఎస్ కేవలం నామమాత్రంగా అభ్యర్థులను బరిలోకి దింపుతుందన్నారు.పార్లమెంట్‌లో



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు తెలిపిందని, బీజేపీతో ఆ పార్టీకి ఉన్న సన్నిహిత సంబంధాలకు ఇదే నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణ జరిపిస్తామని గతంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన ప్రకటన ఏమైందని మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా నిలదీశారు.

## సంగారెడ్డి ఫ్యాక్టరీలో విషాదం.. గ్యాస్ లీకై ఇద్దరి మృతి

**సంగారెడ్డి :** తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామికవాడలోని 'సరాకా' పరిశ్రమలో గ్యాస్ లీకై ఇద్దరు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మృతులను సుదర్శన్, బాలాజీగా గుర్తించారు. గ్యాస్ లీకేజీ కారణంగా ఊపిరాడకపోవడంతోనే వారు మృతి చెందినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ దుర్ఘటనతో పారిశ్రామికవాడలో విషాద ఛాయలు అలముకున్నాయి. సమాచారం అందుకున్న



పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించారా? లేదా? అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

# జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో బీపీ పరీక్షలకు గంటల తరబడి నిరీక్షణ!

**ఒకే ఒక్క బీపీ మిషన్‌తో రోగులకు ఇబ్బందులు..**
**సిబ్బంది నిర్లక్ష్యమా? అధికారుల పర్యవేక్షణ లోపమా?**

**మన ప్రజావాణి జోగిపేట, అక్టోబర్ 23: జిల్లా ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు సరైన వైద్య సేవలు అందుతున్నాయా? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఆసుపత్రిలో బీపీ (రక్తపోటు) పరీక్ష చేయించుకోవడానికి వచ్చే రోగులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని తెలుస్తోంది.ఇంత పెద్ద ప్రభుత్వ ఆసుపత్రిలో బీపీ పరీక్షల కోసం ఒకే ఒక్క బీపీ మిషన్ ఉండటంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తమవుతోంది. ఇప్పటికే అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే రోగులు, వృద్ధులు బీపీ పరీక్షల కోసం ఎక్కువసేపు నిలబడాల్సి రావడం ఇబ్బందికరంగా మారింది. అధికారుల పర్యవేక్షణ ఏదీ?ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు



మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందితో పాటు సంబంధిత అధికారులపై కూడా ఉంది. అలాంటప్పుడు బీపీ పరీక్షల కోసం అవసరమైన పరికరాలు అందుబాటులో లేకపోవడానికి కారణమేంటి? ఆసుపత్రిలో రోగుల రద్దీకి అనుగుణంగా సౌకర్యాలు ఎందుకు కల్పించడం లేదు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.సిబ్బంది నిర్లక్ష్యమా? అధికారుల పర్యవేక్షణ లోపమా? అన్నది ఉన్నతాధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, అవసరమైన బీపీ మిషన్లను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు రోగులు గంటల తరబడి వేచి ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మాద్రి పృథ్వీ రాజ్.



**పటాన్చెరువు :** పటాన్చెరువు పట్టణంలోని ముదిరాజ్ భవన్‌లో పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాద్రి పృథ్వీరాజ్ పాల్గొని పండుగ సాయన్న ముదిరాజ్ కి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సపానదేవ్, టప్పా కుమార్ , ఎట్టయ్యా ముదిరాజ్ సంఘం నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత పూజలో కులమతాలకు అతీతంగా సమానత్వానికి పెద్దపీట వేస్తున్న జయపురం గ్రామ సర్పంచ్ నెలకుర్తి రేణుక--అశోక్ రెడ్డి దంపతులు



**నర్సింహులపేట:** నర్సింహులపేట మండలం ప్రజావాణి రిపోర్టర్:జయపురం గ్రామంలో కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలను కలుపుకుంటూ, సమానత్వం మరియు సామాజిక ఐక్యతకు పెద్దపీట వేస్తున్న జయపురం గ్రామ సర్పంచ్ నెలకుర్తి రేణుక, అశోక్ రెడ్డి దంపతులు దుర్గామాత పూజా కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు.గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతూ, ప్రతి సామాజిక, సాంస్కృతిక కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న సర్పంచ్ దంపతుల తీరుపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కులవివక్షలకు తావులేకుండా, ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం దక్కేలా సామాజిక ఐక్యతను పెంపొందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.బహుజన బాంధవులుగా ప్రజలతో మమేకమవుతూ... సమానత్వమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు ,కులమతాలకు అతీతంగా ప్రజలందరినీ కలుపుకుపోతూ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక ఐక్యతను బలోపేతం చేసే ఇలాంటి కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి దోహదపడతాయని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చుక్క వేణు దంపతులు, వార్డు సభ్యులు రామ్మూర్తి, వెంకన్న, విగ్రహదాత రజినీకాంత్, కమిటీ సభ్యులు వనగండ్ల మధు, దుడ్డేల నాగరాజు, నవీన్ మహేష్, దుడ్డేల ఉప్పలయ్య అశోకు, మందుల యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఐమాక్స్ లెట్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కర్

**ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ నిధులతో**
**మంజూరైన ఐమాక్స్ లెట్ ప్రారంభం**





**ప్రజా వాణి న్యూస్ అక్టోబర్ 23 సంగారెడ్డి జిల్లా**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్: నియోజకవర్గం, మానూర్ మండల దూదగొండ గ్రామంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ నిధులతో మంజూరైన నూతన ఐమాక్స్ లెట్‌ను ఈరోజు నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామానికి అవసరమైన సౌకర్యాల కల్పనకు సహకరించిన ఎంపీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజు,నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకాంత్ పటేల్, ఉపసర్పంచ్ అనిల్ కుమార్, మోహన్ వార్డు సభ్యులు, చందుపటేల్, నర్సింలు, ధనరాజ్ పటేల్, శ్రీను పటేల్, పవన్, రాఘవులు, శంకర్ పటేల్ రాజు,పాల్గొన్నారు.

# క్రీడా ప్రతిభకు ప్రోత్సాహం.. యువతకు భరోసా!

- బెక్కెం నారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్
- విజేతలకు నగదు బహుమతుల ప్రదానం.. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం

**చిన్నంబావి, ప్రజావాణి: అక్టోబర్ 22**
గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా బెక్కెం నారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీల్లో నాలుగు జట్లు పాల్గొని తమ ప్రతిభనుచాటుకున్నాయి. పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు ట్రస్ట్ తరఫున నగదు బహుమతులు అందజేశారు. ట్రస్ట్ బోర్డు సభ్యుడు జగదీశ్వర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు.విజేతలకు నగదు బహుమతులుబ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన





క్రీడాకారులకు ప్రథమబహుమతిగా రూ.5,000, ద్వితీయ బహుమతిగా రూ.4,000అందజేశారు.ప్రథమ బహుమతి విజేతలు:తిరుమలేష్, కామిరెడ్డి శేఖర్, టి. నాని, తక్కశిల వినోద్, ఎస్. మహేష్.ద్వితీయ బహుమతి విజేతలు: కామిరెడ్డి నాయుడు, కామిరెడ్డి ఉమేష్, డి. శివగౌడ్, టి. చిన్నరాయుడు, శివ.విజేతలకు నగదుబహుమతులు అందజేయడం ద్వారా క్రీడాకారుల్లో మరింత ఉత్సాహాన్ని నింపారు. గ్రామీణ యువతకు సరైన అవకాశాలు, ప్రోత్సాహం కల్పిస్తే క్రీడా రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.క్రీడలతో శారీరక దృఢత్వం.. మానసిక ఉల్లాసంనేటి ఆధునిక జీవనశైలిలో క్రీడలు ప్రతి ఒక్కరి జీవితంలో కీలక పాత్రపోషిస్తున్నాయి. ముఖ్యంగా యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగడానికి క్రీడలు ఎంతగానో దోహదప డతాయి. క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, ఏకాగ్రత, ఓటమిని స్వీకరించే మనస్తత్వం, విజయాన్ని సాధించాలనే తపన వంటి విలువలను క్రీడలుఅవలంబించాలి అని అన్నారు.

# గుంతలమయంగా పోచారం - కూసుమంచి బీటీ రోడ్డు

- మూడేళ్లుగా మరమ్మతులు లేవు.. ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు!
- అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థుల డిమాండ్





**కూసుమంచి, అక్టోబర్ 23 (ప్రజావాణి):**
ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పోచారం నుంచి కూసుమంచి వెళ్లే బీటీ రోడ్డు గుంతలమయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై ఎక్కడ చూసినా గుంతలు ఏర్పడటంతో మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వెళ్లే ప్రజలు, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. వాహనదారులు ప్రమాదాల భయంతో ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది.ముఖ్యంగా పోచారం--కిష్టాపురం గ్రామాల మధ్య మూలమలుపు వద్ద గతంలో రోడ్డును తవ్వి కంకర పోసి వదిలేశారని, సుమారు మూడేళ్లు గడుస్తున్నా ఇంతవరకు పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మాణం చేపట్టలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతలు ఏర్పడిన చోట్ల కూడా మరమ్మతులు చేయకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజల రాకపోకలకు కీలకమైన ఈ రహదారి దుస్థితిపై సంబంధిత అధికారులు దృష్టి సారించకపోవడం ఏమిటని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, గుంతలకు మరమ్మతులు చేపట్టడంతోపాటు పూర్తిస్థాయిలో బీటీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని పోచారం గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల శ్రమ వెలకట్టలేనిది!

- పండుగ వేళ కార్మికులకు ఆర్థిక సాయం అందించిన బీజేపీ నేత ఈర్ల రాజు ముదిరాజ్
- కార్మికుల కష్టసుఖాల్లో అండగా ఉంటా.. సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తా

**అమీన్‌పూర్, అక్టోబర్ 23 (ప్రజావాణి):**
సమాజ ఆరోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని, వారి శ్రమను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని బీజేపీ బీరంగూడ డివిజన్ అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ అన్నారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఈర్ల రాజు ముదిరాజ్ తన వంతుగా ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవిస్తున్నారంటే దాని వెనుక పారిశుద్ధ్య కార్మికుల నిరంతర శ్రమ, అంకితభావం ఉన్నాయని కొనియాడారు.



ఎండనక, వాననక ప్రజల ఆరోగ్యం కోసం శ్రమిస్తున్న కార్మికుల సేవలకు వెలకట్టలేమన్నారు. పండుగ ఆనందం ఒక్కరి ఇంటికే పరిమితం కాకుండా ప్రతి కార్మికుడి కుటుంబంలోనూ వెల్లివిరియాలనే ఉద్దేశంతో ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదని, కార్మికుల పట్ల తనకున్న గౌరవానికి, ఆప్యాయతకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కుంభమేళా సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల పాదాలు కడిగి వారి సేవలకు గౌరవం కల్పి ంచిన విషయాన్ని గుర్తు చేశారు. సమాజంలోని చివరి వ్యక్తి వరకు సంక్షేమ ఫలాలు అందించాలనే అంత్యోదయ స్ఫూర్తితో బీజేపీ పనిచేస్తోందన్నారు. అదే స్ఫూర్తితో పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచే కార్మికుల కుటుంబాల్లో చిరునవ్వులు నింపడం సమాజ బాధ్యతని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని స్పష్టం చేశారు. పండుగ సందర్భంగా ఆర్థిక సహాయం అందించి తమ పట్ల ఆప్యాయత చాటుకున్న ఈర్ల రాజు ముదిరాజ్‌కు పారిశుద్ధ్య కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com